www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 12 ఏప్రిల్ 2023

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

కడప అర్బన్ : పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిబ్బందితో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు విజయ భాస్కర్ మాట్లాడుతూ మార్చి జీతాలు ఇంతవరకు ఇవ్వకపోవడం దారుణమని పేర్కొన్నారు. జీతాలు లేక కాంట్రాక్టు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆప్కాస్ కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని కోరారు. ఈ నెల నిలిపివేసిన వృద్ధాప్య, వికలాంగులు, వితంతువు, ఒంటరి మహిళా పింఛన్లను కొనసాగించాలన్నారు. ఆప్కాస్ కాంట్రాక్టు ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఆప్కాస్ ఉద్యోగులందరికీ ఎంటిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ లో సీనియర్స్ ఉద్యోగులను జూనియర్లుగా, జూనియర్లను సీనియర్లుగా చూపిస్తున్నారని ఆవేదన.

కడప-బెంగళూరు రైల్వేలైన్‌కు గ్రహణం

రూ.145 కోట్ల మ్యాచింగ్ గ్రాంటు పేరుతో బిజెపి తొండాట

ముద్దనూరు-ముదిగుబ్బ లింకు లేఖ పేరుతో కాలయాపన

పాత అలైన్‌మెంట్ రైల్వేలైన్ పనుల నిలిపివేత

కడపలో సూపరింటెండెంట్ కార్యాలయం ఎత్తివేత

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప-బెంగళూరు రైల్వేలైన్ పనులకు గ్రహణం పట్టింది. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల ఫిఫ్టీ ఫిఫ్టీ మ్యాచింగ్ గ్రాంట్లతో ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంది. ఇందుకు అనుగుణంగా 13 కి.మీ మేర పనులు పూర్తి చేసింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్ మరణానంతరం రైల్వేలైన్ పడకేసింది. 2022-23 కేంద్ర బడ్జెట్‌లో రూ.289 కోట్లు, 2023-24 బడ్జెట్‌లో రూ.10 లక్షల చొప్పున అత్తెసరు కేటాయింపులు చేసింది. రైల్వేలైన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ కార్యాలయాన్ని తరలించడం, అతి స్వల్ప కేటాయింపులను బట్టి పరిశీలిస్తే కడప-బెంగళూరు రైల్వేలైన్ పనులను కోల్డ్ స్టోరేజీలో పడేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు విడుదల చేయలేదనే పేరుతో కేంద్ర బిజెపి సర్కారు తొండాట ఆడుతోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రధాన మంత్రి మోదీని గద్దెదించండి...దేశాన్ని కాపాడండి అనే నినాదంతో వామ పక్షాలు ఈ నెల 14 నుంచి 30 వరకు చేపట్టిన ప్రచార భేరిని ఆదరించాల్సిన అవసరం ఏర్పడింది. కడప-బెంగళూరు రైల్వేలైన్ పనులకు బిజెపి బ్రేకులు వేసింది. గతేడాది రాష్ట్ర ప్రభుత్వం ముద్దనూరు- ముదిగుబ్బ రైల్వేలైన్ లింకుతో ఖర్చు తగ్గ ఉంటుందనే పేరుతో రాసిన లేఖను వాడుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రైల్వేలైన్ నిర్మాణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి. 2017 నుంచి 2023 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి పట్టించుకున్న దాఖలాల్లేవు. 2006లో కీ.శే మాజీ ముఖ్య మంత్రి వైఎస్ హయాంలో 50 శాతం రైల్వేలైన్ పనుల ఖర్చు భరిస్తామని ముందుకు రావడంతో రైల్వేలైన్ పట్టాలకు ఎక్కింది. వైఎస్ మరణానంతర ప్రభుత్వాలు చొరవ చూపకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. గత నాలుగేళ్లుగా అత్తెసరు కేటాయింపులతో ముందుకు సాగని విషయం తెలిసిందే. 2022-23 బడ్జెట్‌లోనూ రూ.289 కోట్లు, 2023-24 బడ్జెట్‌లో రూ.10 లక్షలు మాత్రమే కేటాయించింది. కేంద్ర బడ్జెట్ కేటాయింపులను పరిశీలిస్తే రైల్వేలైన్ ఇప్పట్లో పూర్తి కావడం కష్టమేనని తెలుస్తోంది. ఇదిలాఉండగా కడప నుంచి పెండ్లిమర్రి, నందిమండలం మీదుగా అన్నమయ్య జిల్లాలోని రాయచోటి, చిన్నమండెం, వాయల్పాడు, కర్నాటకలోని మాడగట్ట నుంచి కోలార్ వరకు రైల్వేలైన్ అలైన్‌మెంట్‌కు రూప కల్పన చేసిన సంగతి తెలిసిందే. రెండుజోన్ల పరిధిలో 257 కి.మీ మేర నాలుగు దశల రైల్వేలైన్ పనులు చేపట్టాల్సి ఉంది. ఇప్పటికే కడప నుంచి పెండ్లిమర్రి వరకు 21 కిలోమీటర్ల మేర పనులు చేపట్టిన సంగతి తెలిసిందే. నాలుగు దశల్లో భాగంగా మొదటి దశలో కడప నుంచి పెండ్లిమర్రి వరకు సుమారు 21 కి.మీ. వరకు 10 శాతం రైల్వేలైన్ పనులు పూర్తి చేసింది. డెమో్రటయల్‌రన్ నిర్వహించింది. 2013 భూసేకరణ చట్టం కింద సౌత్‌సెంట్రల్, సౌత్ వెస్ట్రరన్ జోన్లు మిగిలిన భూసేకరణ, సర్వే పనుల్ని పూర్తి చేయాల్సి ఉంది. సౌత్ సెంట్రల్‌జోన్ కర్నాటక రాష్ట్ర పరిధిలో ఉండడంతో ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితి. 2017-18లో రూ.175 కోట్లు, 2018-19, 2019-20 బడ్జెట్‌లో అత్తెసరు నిధులు కేటాయింపుల నేపథ్యంలో ముందుకు సాగని సంగతి తెలిసిందే. 2022-23 బడ్జెట్‌లో రూ.289, 2023-24 బడ్జెట్‌లో సుమారు రూ.10 లక్షలు కేటాయింపులు చేసింది. కేంద్రం రూ.145 కోట్లు, రాష్ట్రం రూ.145 కోట్లను కేటాయించాల్సి ఉంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిధుల లేమి కారణంతో కడప జిల్లాలోని ముద్దనూరు, అనంతపురం జిల్లాలోని ముదిగుబ్బ రైల్వేలైన్ కూడలి వరకు సుమారు 82 కిలోమీటర్ల మేర పనులు చేపడితే తక్కువ ఖర్చుతో బెంగళూరు లైన్ సదుపాయం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని లేఖ రాసింది. నిధుల లేమి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటును విడుదల చేయలేదనే పేరుతో కేంద్రంలోని బిజెపి సర్కారు కడప-బెంగళూరు రైల్వేలైన్ పనులను అటకెక్కించింది. కడప కేంద్రంగా రైల్వేలైన్ పనుల్ని పర్యవేక్షిస్తున్న ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజినీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ కార్యాలయాల్ని తరలించింది. ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక సిబ్బందిని బదిలీ చేసినట్లు తెలుస్తోంది. కడప-బెంగళూరు రైలుమార్గం కలగా మిగిలిపోయే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో మేధావులు, బుద్ధిజీవులు బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను తిరస్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందనే సత్యాన్ని గ్రహించాల్సి ఉంది.

సంవత్సరం	కేటాయింపులు (కోట్లలో)
2016-17	రూ.50
2017-18	రూ.175
2018-19	రూ.210
2019-20	......
2020-21	......
2021-22	......
2022-23	రూ.289
2023-24	రూ.0.10

పెండ్లిమర్రి వద్ద కడప-బెంగళూరు రైల్వే లైన్‌పై ఏపుగా పెరిగిన ముళ్లకంపలు

భూసార పరీక్షలు తప్పనిసరి

- జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రతి రైతూ భూసార పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఊటుకూరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో మట్టి నమూనా సేకరణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టిలో ఉండే భూసారాన్ని తెలుసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. దీని వల్ల మట్టిలో ఎంత సారం ఉందనేది తెలుస్తుందన్నారు. పొలంలోని మట్టిలో ఎక్కువ భూసారం ఉంటే ఎరువులు, ఎక్కువ వాడాల్సిన అవసరం ఉండదని తెలిపారు. మట్టిలో భూసారం ఉండటం వల్ల పంట దిగుబడి బాగా వస్తుందన్నారు. ఎరువుల ఖర్చు కూడా చాలా తగ్గుతుందని తెలిపారు. అలాగే భూసారాన్ని బట్టి ఏ పంట వేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందనేది తెలుస్తోందన్నారు. ప్రిన్సిపల్ సైంటిస్ట్ శ్రీనివాసాచారి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ రకాల నేలలు వాటిలో గల పోషకాల లభ్యతపై కూలంకుషంగా వివరించారు. సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ ఎడిఎ లక్ష్మీదేవి మాట్లాడుతూ భూసార పరీక్షకు మట్టిని ఎలా సేకరించాలనే విషయాన్ని తెలియజేశారు. సమస్యాత్మక భూముల యాజమాన్యం నేల రకాలపై వివరించారు. సమావేశంలో డిడిఎ రమణారెడ్డి, డిఎఒ కార్యాలయం డిడిఏ రాధాదేవి, ఆత్మ పీడీ విజయలక్ష్మి, ఎస్‌టిఎల్, ఎంఎస్‌టిఎల్ ఎఒలు తోపాటు జిల్లాలో ఎడిఎలు, ఎఒలు, డిఆర్‌సి ఎఒలు, ఆర్‌బికె ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు

రైతు అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

రైతు ఉద్యమ అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో రైతుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. దస్తగిరి రెడ్డి తెలిపారు. మంగళవారం అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కడప రైతు సంఘం జిల్లా కార్యాలయం వద్ద ఎఐకెఎస్ జెండాను ఎగురు వేశారు. రైతాంగ పోరాట యోధులు రైతు ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు. రైతాంగ పోరాటాలు వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1936, ఏప్రిల్ 11న ఏర్పడిన అఖిల భారత కిసాన్ సభ నాటి జాతీయోద్యమం నుంచి నేటివరకు మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో కీలక పాత్ర వహించిందని తెలిపారు. ఆనాటి జమీందారీ విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా విధానాల వల్ల వ్యవసాయం సంక్షోభంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్నదాతలు అప్పుల బాధతతో ఆత్మహత్యలు చేసు కుంటున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులలో మద్దతు ధరల గ్యారెంటీ చట్టం, రైతు రుణ విమోచన చట్టం సాధన కోసం రైతాంగం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య, నాయకులు చిన్న సిద్ధయ్య పుల్లయ్య ఓబయ్య చంద్రారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, షరీఫ్ పాల్గొన్నారు.

40 పీజీ సీట్లకు అనుమతి

- రిమ్స్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ

ప్రజాశక్తి:-కడప సిటీ

ప్రభుత్వ వైద్య కళాశాల (రిమ్స్)కు ప్రధానంగా 40 పీజీ సీట్లు ఎన్‌ఎంసి ఢిల్లీ వారి నుంచి అనుమతి లభించిందని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో వైద్యులు, సిబ్బందితో కలిసి తమ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అదనంగా పెరిగిన పీజీ సీట్లు ఈ విద్య సంవత్సరం నుంచే అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఇందులో ఫోరెన్సిక్ వైద్య విభాగానికి 5 , మైక్రోబయాలజీ విభాగానికి 9, శ్వాసకోశ సంబంధ వ్యాధుల విభాగానికి 5 పీజీ సీట్లు వచ్చాయని తెలిపారు. పెరిగిన పీజీ సీట్లతో వైద్య విద్యార్థులకు మరింత విద్యా ప్రమాణాలు మెరు గుపరుస్తామని చెప్పారు. సమాజానికి మెరుగైన వైద్య సేవలు పెరిగిన పీజీ సీట్ల ద్వారా లభిస్తాయని ఆమె వెల్లడించారు. ఈ మెడికల్ కళాశాల 2006లో స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇన్ని పీజీ సీట్లకు అనుమతి లభించడం సంతోషంగా ఉందన్నారు. ఫోరెన్సిక్ వైద్య విభాగంలో 5 సీట్లు రావడం వల్ల ప్రజలకు ,సమాజానికి ,మెడికో లీగల్ సేవలు మరింత విస్తృతమవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ బాయి, ఫోరెన్సిక్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాస్ నాయక్, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

పీజీ సీట్లకు అనుమతి లభించడంతో ఆనందం వ్యక్తం చేస్తున్న రిమ్స్ ప్రిన్సిపల్

విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదు : పిఒ

ప్రజాశక్తి:-కడప అర్బన్

విద్యకు మించిన ఆస్తి మరోకటి లేదని జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఓరియంటల్ అండ్ జనరల్ హై స్కూల్ ఎయిడెడ్ పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. సమాజ పురోగతికి కొలమానం విద్య ఒకటేనని చెప్పారు. ప్రతి విద్యార్థి సమాజం, పేదరికం, తల్లిదండ్రుల గురించి తెలుసుకోవాలని చెప్పారు. చదువుతోపాటు ఆటలు, పాటలు, మాటలతో మంచి నైపుణ్యం పొందాలని సమయాన్ని వృథా చేసుకోకుండా ముందస్తు చర్యగా భవిష్యత్ కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పాచు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జయలక్ష్మి ఉపాధ్యాయులు విద్యార్థులు సి ఆర్ పి వెంకటాద్రి పాల్గొన్నారు.

లా విద్యార్థుల పట్ల యూనివర్సిటీ తీరు దారుణం

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగివేమన యూనివర్సిటీ పరిధిలోని లా విద్యార్థుల పట్ల యూనివర్సిటీ తీరు దారుణమని డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వీరనాల .శివకుమార్ తెలిపారు. లా విద్యార్థుల పరీక్షల నిర్వహణ తేదీ పట్ల అభ్యంతరాలపై మంగళవారం డివైఎఫ్‌ఐ, ఎస్‌ఎఫ్‌ఐ అధ్వర్యంలో యోగివేమన యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ ఈశ్వర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ యోగివేమన యూనివర్సిటీ పరిధిలోని లా విద్యార్థుల సమస్యల పట్ల అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈనెల 15 నుంచి సెమిస్టర్ పరీక్షల తేదీలు ప్రకటించారని, కానీ మూడవ సెమిస్టర్ విద్యార్థుల పరీక్షలు 28 నుంచి ప్రకటించారని, సమయం ఇవ్వకుండా రోజు నిర్వహించడం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడమే అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి రోజు పరీక్షలకు రావాలన్నా పరీక్షలకు ప్రిపరేషన్ అవ్వాలన్నా సమయం సరిపోదని తెలిపారు. దీని వల్ల ప్రతి సారి ఉత్తీర్ణత 15శాతం మించి రావడం లేదని తెలిపారు. తద్వారా ప్రతిభ గల విద్యార్థులకు అన్యాయం జరు గుతుందన్నారు. యూనివర్సిటీలో లా డిపార్టుమెంటు విభాగం లేకపోవడం వల్లే సమ స్యలు ఉత్పన్నం అవుతున్నయన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి సునీల్ కుమార్, డివైఎఫ్‌ఐ నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు, డేవిడ్ రాజ్ పాల్గొన్నారు.

పాఠశాలలో ఏడీ తనిఖీలు

కడప : కడప నగరంలోని మున్సిపల్ ఉర్దూ బాలికల హైస్కూల్‌ను మంగళవారం మిడ్ డే మీల్స్ ఏడీ దేవరాజ్ తనిఖీ చేశారు. అక్కడ ఉన్న స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఎగ్స్, చిక్కిలు, బియ్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడున్నవారికి సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్. జావిదాఖానం పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-అట్లూరు

ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డి అని వైసిపి జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరి రామకృష్ణారెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ రెండా మాధవరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అట్లూరు పంచాయతీలో గడపగడపడూ మన ప్రభుత్వం కార్యక్ర మం నిర్వహించారు. ఈ సర,ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అక్కా చెల్లెమ్మకు వైఎస్‌ఆర్ ఆసరా, చేయూత వంటి పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు క్రమం తప్పకుండా ప్రతినెలా ఒకటో తేదీ ఫించను అందజేస్తున్నారని తెలిపారు. అలాగే విద్యార్థుల చదువు కోసం అమ్మఒడి, విద్య, వసతి దీవెనెలు అందజేస్తున్నారని తెలిపారు. వ్యవసాయానికి పెద్ద పీట వేశారని చెప్పారు. ఇలా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తూ జనరంజక పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అటూరి ఎల్లమ్మ వైసిపి నాయకులు రమణయ్య, డీలర్ కృష్ణారెడ్డి, పెంచల్‌రెడ్డి, లక్ష్మయ్య, ఈశ్వర్‌రెడ్డి సుబ్బరాయుడు, రథసారదులు పాల్గొన్నారు

కరపత్రం అందజేస్తున్న వైసిపి నాయకులు

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

పోరుమామిళ్ల : మండలంలో 2021-22 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి పనులకు సంబంధించి మంగళవారం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ఎంపిడిఒ నూర్జహాన్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. ఏపీడీ ఖాదర్‌బాషా మాట్లాడుతూ రూ. 17. 53 కోట్లకు సంబంధించిన పనులు మండలంలో జరిగాయన్నారు. ఉపాధి, పంచాయతీరాజ్, ఫారెస్ట్, ఆర్డబ్ల్యూఎస్, ఎస్‌ఎస్‌ఏ, డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పనులు చేయించారన్నారు. అన్ని విభాగాల తనిఖీలో రూ. 4.12 లక్షలకు ఆధారాలు చూపించలేదన్నారు. ఆయా శాఖల నుంచి రికవరీ చేస్తామన్నారు. కార్యక్రమంలో డిఇఒ యోగాంజనేయరెడ్డి, సి సుధాకర్, ఎస్‌ఆర్‌పి సుబ్బారావు, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి , జడ్‌పిటిసి ముత్యాల ప్రసాద్, సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపాధి, పంచాయతీ రాజ్ సిబ్బంది, సోషల్ ఆడిట్ , కూలీలు, రైతులు పాల్గొన్నారు.

అట్లూరు : ఉపాధి కూలీలకు తప్పనిసరిగా వంద రోజుల పని కల్పించాలని విజిలెన్స్ అధికారి వీరాంజనేయరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉపాధి పనులపై సమజిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ఎండలు ఎక్కువ ఉన్నందున ఉదయం పూట పని చేయించాలని, రూ. 272 కూలి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేములూరులో 30 మంది కూలీలు మాత్రమే పనిచేస్తుండడంతో సిసి గంగాధర్‌ను, టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ కుమార్‌ను ఆయన మందలించారు. కూలీల సంఖ్య పెంచాలని లేకుంటే పై చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు.

అధికారుల గైర్హాజరుపై ఎంపిపి ఆగ్రహం

ప్రజాశక్తి-చెన్నూరు

మండల సర్వభ్య సమావేశానికి హాజరు కాని అధి కారులపై ఎంపిపి చీర్ల సురేష యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరు కాక పోతే ఎలా ప్రశ్నించారు. పైగా ప్రజా ప్రతి నిధులు అడిగిన సమస్యలకు పరిష్కారం చూపకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శమని వాపోయారు. మంగళవారం ఎంపిడిఒ సభాభవనంలో సర్వసభ్య సమావేశం ఎంపిఇఒ సురేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. సమస్యలపై చర్చించాల్సిన అధికారులు హాజరు కాకపోవడంతో ఎంపిపి అసహనం వ్యక్తం చేశారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గైర్హాజరైన అధికా రులకు వెంటనే షోకాజ్ నోటీసు ఇవ్వాలని ఎంపిడిఒకు ఎంపిపి సూచించారు. గతంలో ప్రజాప్రతినిధులు తెచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను కో రారు. వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆర్ డబ్ల్యుఎస్ ఎఇని కోరారు. విద్యుత్ సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ ఎఇకు ఎంపిడిఒ సూచించారు. చెన్నూరు మూడవ ఎంపిటిసి పనులు కల్పించడం లేదని సభ దృష్టికి తెచ్చారు. కొండ పేటలోని హెల్త్ సెంటర్ విద్యుత్తు లేక వైద్య సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని అక్కడ విద్యుత్తు సౌకర్యం కల్పిం చాలని సర్పంచ్ తుంగ చంద్రయాదవ్, ఎంపిటిసి నాగిరెడ్డి కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్య మవుతుందని ఎంపిపి అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిన్న, సర్పంచుల సం ఘం అధ్యక్షుడు నారాయణ రెడ్డి కో-ఆప్షన్ సభ్యులు, శివా లపల్లి సర్పంచ్ ముమ్మడి సుదర్శన్ రెడ్డి, డిప్యూటీ తహ శీల్దార్ వెంకటరమణ, పిఆర్ ఎఇ మురళీకృష్ణ ఆర్ డబ్ల్యుఎస్ ఎఇ వినోద్ కుమార్, వైద్యాధికారి చెన్నారెడ్డి, ఎపి ఎం గంగాధర్, ఎపిఒ సుధారాణి, ఏవో శ్రీదేవి, ఎంఇఒ షర్మిల రాణి, ఐసిడిఎస్ అధికారి నాగరత్న, పంచాయతీ కార్యదర్శులు రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు

మాట్లాడుతున్న ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్

ఆశ నిరాశలో ఆర్‌టిసి కార్మికులు

ప్రభుత్వంలో విలీనం చేసినా ప్రయోజనం శూన్యం

కారుణ్య నియామకాలపై కోటి ఆశలు

ప్రభుత్వ పెన్షన్ కోసం నిరీక్షణ

పనిచేయని హెల్త్ కార్డులు

ఆరోగ్య సమస్యలతో సతమతం

పట్టని ప్రభుత్వం

అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - కడప అర్బన్

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్‌టిసిని ప్రభుత్వంతో విలీనం చేసింది. దీంతో ఉద్యోగులు, కార్మికులు తమకు అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో సమానంగా జీతాలు, పెన్షన్లు, ఇతర సౌకర్యాలుంటాయని ఆశించారు. వారి ఆశలను ప్రభుత్వం ఆడియాశలు చేసింది. దీంతో ఉద్యోగులు, కార్మికులు తీవ్ర నిరాశలో కొట్టు మి ట్టాడుతున్నారు. పెన్షన్, హెల్త్ కార్డుల సౌకర్యం, కారుణ్య నియామకాలు, పేస్కేల్ ఆరియర్స్ ఇలా అనేక అం శాల్లో ఆశగా ఎదురు చూస్తున్నారు ఆర్‌టిసి కార్మికులు.

కారుణ్య నియామకాల విషయానికొస్తే రాష్ట్ర వ్యాప్తంగా 1,168 మంది, జిల్లాలో 102 మంది ఉద్యోగులు, కార్మికులు మరణించారు. వీరి పిల్లలు కా రుణ్య నియామకాల కోసం వేయి కళ్లతో ఎదురు స్తున్నారు. ప్రభు త్వం జిఒ ఇచ్చింది, నియామకాలు ఇంకా పూర్తి కాలేదు. 2016 ముందు చనిపోయిన కార్మి కుల పిల్లలకు ప్రభుత్వం కారుణ్య నియామకాలు లేవని స్పష్టం చేసింది. దీంతో వారి కుటుంబాల్లో నిరాశ నెలకొంది.

2017 పేస్కేల్ సంబంధించిన ఆరియర్స్ రాష్ట్ర వ్యాప్తంగా 52వేల మందికి, జిల్లాలో 1,800 మందికి రావాల్సి ఉంది. 2021 పేస్కేల్ ఉద్యోగులకు జరగలేదు. వైసిపి ప్రభుత్వం ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయడంతో 2012కు సంబంధించిన పేస్కేల్ ఎత్తివేశారు. దీంతో ఒక పేస్కేల్‌ను ఉద్యోగులు నష్టపోయారు. 2023 పిఆర్‌సితో పాటు కొత్త పేస్కేల్ అయిన వస్తుందేమోనని ఎదురు చూస్తున్నారు. కార్మికులకు గతంలో ఎలాంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలున్నా, ఎన్ని లక్షలు ఖర్చు చేసినా సంస్థ భరించేది. రాయచోటికి చెందిన డ్రైవర్ ఆరోగ్య విషయంలో రూ.98 లక్షలు ఆర్‌టిసి యాజమాన్యం ఖర్చు చేసింది. ప్రభుత్వ ంలో విలీనమైన తరు వాత ఒక్కో ఉద్యోగి జీతంలో నుంచి ఇహెచ్‌ఎస్ పేరుతో రూ.225 నుంచి రూ.450 వరకు నెల నెలా కోత విధిస్తున్నారు. హెల్త్ కార్డు తీసుకుని ఏ కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లినా వైద్యం చేయడం లేదని కార్మికులు, ఉద్యో గులు వాపోతున్నారు. హెల్త్ కార్డు అంటేనే ఆసుపత్రిలో చేర్చుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ల్యాబ్, ఎక్స్‌రే పరీక్షలకు పని చేయవని స్పష్టం చేస్తున్నారు.. దంత వైద్యు లు తప్ప మరెవరూ హెల్త్ కార్డును అనుమతించడం లేదు.

ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనమేతే కార్మికులు, ఉద్యోగులు రిటైర్డ్ అయ్యాక పింఛన్ వస్తుందని ఎంతో ఆశపడ్డారు. వీరి ఆశను ప్రభుత్వం నీరు గార్చడమేగాక విలీనమైన వెంటనే ఆర్‌టిసి ఉద్యో గులకు గతంలో ఉన్న ఎస్‌ఆర్‌బిఎస్ పెన్షన్ రద్దు చేశారు. కార్మికులు, ఉద్యోగులు ఎంత పోరాడినా ప్రభుత్వం ఇవ్వడంలేదు. దీంతో వీరి పరిస్థితి రెండిటికీ చెడ్డ రేవడగా మారింది. . కార్మికుల సర్వీస్‌ను బట్టి పాత పెన్షన్ అమలు చేయాలని కోరు కుంటున్నారు. ఆర్ టిసిలో పని చేసే డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికులను రాత్రి సమయంలో వారి గమ్యస్థానలకు చేర్చే క్రమంలో ఆయా బస్టాండ్లలో బసచేయాల్సి వచ్చేది. వీరికి నైట్ అవుట్ అలవెన్స్, విశ్రాంతి గది అలవెన్స్ ఇచ్చే వారు. విలీనం తరువాత పని చేయించుకుంటున్నారు. కానీ అలవెన్సు ఇవ్వడం లేదని కార్మికులు వాపోతున్నారు.

> **ఉద్యోగ, కార్మికుల పక్షాన పోరాటం**
>
> ఉద్యోగ, కార్మికుల పక్షాన హక్కులు, పెన్సన్, ఇహెచ్‌ఎస్, కారుణ్య నియామకాలు, ఆరియర్స్, కొత్త పిఆర్‌సి కోసం పోరాడుతున్నాం. ఆర్‌టిసి ఉద్యోగులు, కార్మికులు కలిసి వస్తే సమస్యల పరిష్కారం సులువవుతుంది. లేని పక్షంలో నష్ట పోవాల్సి వస్తుంది. ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనమైతే పెన్షన్ వస్తుందని ఆశతో ఎదురు చూశారు. ప్రభుత్వం పెన్షన్ ఇవ్వకుండా నిరాశకు గురి చేసింది.
>
> **- ఎకె.కె.కుమార్, పిపిటిడి ఇయు జోనల్ అధ్యక్షులు**



బిజెపి కనుసన్నల్లో మూడు పార్టీలు

కడప అర్బన్ : బిజెపి కనుసన్నల్లో వైసిపి, టిడిపి, జనసేన పని చేస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ విమర్శించారు. మంగళవారం పాత బస్టాండ్ లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఐ.ఎన్.సుబ్బమ్మ అధ్యక్షతన సిపిఎం జిల్లా కమిటీ జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, జనసేన అవకాశవాద రాజకీయాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో నేటి పాలకుల అరాచకాలకు ఐఎఎస్, ఐపిఎస్, రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యమైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నైతిక స్థైర్యాన్ని కోల్పోతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు శివకుమార్, సత్యం, అన్వేష్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

వసతుల కల్పనలో కార్పొరేషన్ విఫలం

కడప అర్బన్ : నగరంలోని వైఎస్‌ఆర్ కాలనీలో స్థానిక సమస్యలను పరిష్కారం చేయడంలో కార్పొరేషన్ యంత్రాంగం పూర్తిగా విఫలం చెందిందని డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు మండిపడ్డారు. మంగళవారం డివైఎఫ్‌ఐ రెండవ రోజు వైఎస్‌ఆర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కాలనీ ఏర్పడి దాదాపుగా 15 ఏళ్లు అవుతున్నా నేటికీ స్థానికులు ఎవరైనా చనిపోతే పూడ్చుకోవడానికి మూడు గజాల స్థలం లేకపోవడం బాధాకరమన్నారు. మంచినీటి సమస్య తీవ్ర స్థాయిలో ఉందన్నారు. ప్రస్తుతం బోరు నీరు తాగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వాపోయారు. రోడ్లు, డ్రైనేజీ కాలువలు కనుచూపుమేరా చూసినా కనపడే పరిస్థితిలో లేదన్నారు. 1500 మంది కుటుంబాలు నివాసం ఉంటే కనీసం అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన దాఖలా లేవన్నారు. తక్షణమే కార్పొరేషన్ యంత్రంగా స్పందించి ఈ సమస్యలన్నీ పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్పొరేషన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివై ఎఫ్‌ఐ నాయకులు పాల్గొన్నారు.

దంత కళాశాల పీజీ విద్యార్థుల ప్రతిభ

కడపసిటీ : కడప నగర శివా రులోని ప్రభుత్వ దంత వైద్య కళా శాలలో పీజీ విద్యార్థులు ప్రతిభను చాటారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సురేఖ మాట్లాడుతూ పే ర్కొన్నారు. ఈనెల 1,2 తేదీలలో నిర్వహించిన నేషనల్ ట్రిపుల్ ఓ సింపొజియంలో కడప రిమ్స్ ప్రభుత్వ వైద్య కళాశాల, ఆస్పత్రిలోని ఓరల్ మెడి సిన్ అండ్ రేడియాలజీ విభాగానికి చెందిన నలుగురు పీజీ విద్యార్థులు మోనిషా, కరణ్, అర్పిత, రమాదేవి ఒకే సారిగా వివిధ విభాగాలలో విడి విడిగా మొదటి బెస్ట్ పేపర్ ప్రజంటేషన్ అవార్డులను సాధించడం గమనార్హం. కార్యక్రమంలో డిపా ర్టమెంట్ హెచ్ఒడి డాక్టర్ కె.రమేష్ కుమార్, బోధనా సిబ్బంది డాక్టర్ మెర్సీ, డాక్టర్ సురేష్ పాల్గొని వారిని అభినందించారు.

ప్రతిభ సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్

జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

కడప : జిల్లా న్యాయసేవాధికార సంస్థ కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మే నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు, కక్షిదారులు సద్వినియోగం చేసుకొని సత్వర న్యాయం పొందాలని మొదటి అదనపు జిల్లా జడ్జి సి.ఎన్. మూర్తి, డిఎల్‌ఎస్‌ఎ సెక్రటరీ ఎస్. కవిత కోరారు. పూర్తి వివరాల కోసం 08562 258622, 244622 లలో సంప్రదించాలన్నారు.

'సేవ చేయడం ఆనందాన్నిస్తోంది'

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వేసవిలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సేవ చేయడం ఆనందాన్నిస్తోందని ఎపిజిబి మేనేజర్ రాజేష్ తెలిపారు. స్థానిక పాత బస్టాండ్ సమీపంలో మానవతా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన చల్లని తాగునీటి చలివేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపిజిబి సమీపంలో చల్లటి తాగునీటి చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మానవతా సంస్థ ఛైర్మన్ డిఎ కొండారెడ్డి, మానవత కమిటీ సభ్యులు ఎవి గోపాలరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, బండి శివరామిరెడ్డి, నంబూరి సుబ్బారాయుడు, విజయ భాస్కర్‌రెడ్డి, పెన్షనర్ల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మునిరెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎపిజిబి మేనేజర్ రాజేష్

ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని మున్సిపాలిటీ అధ్యక్షుడు నాగన్న, కార్యదర్శి శేఖర్ కోరారు. ఆ మేరకు వారు మంగళవారం స్థానిక పాతబస్టాండ్ వద్ద ఉన్న మార్కెట్ పాయింట్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నెలలుగా జీతాలు అందనప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికుల జీవనం భారంగా మారిందన్నారు. కార్మికులకు అందిస్తున్న కొబ్బరి నూనె, పాదరక్షలు, సబ్బులు, యూనిఫామ్ ఇవ్వాలని అడుగుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించడం లేదన్నారు. ప్రతినెల కార్మికుల ఖాతాలో జీతాలు పడేలా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిటీ కోశాధికారి శివన్న, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

జమ్మలమడుగు రూరల్ : మండలంలోని గూడెంచెరువు గ్రామ పరిసరాల్లోని ముద్దనూరు వంతెన మూడు రోడ్ల సెంటర్‌లో కొవ్వూరు సుబ్బారెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం మజ్జిగ చలివేంద్రాన్ని అర్బన్ సిఐ సదాశివయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కె.సుబ్బారెడ్డి శిష్యుడు కె.దస్తగిరిరెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. పరిశుభ్రంగా మజ్జిగ, మంచినీళ్ళు పంపిణీ చేయాలన్నారు. అనంతరం నిర్వాహకులు కొత్తమిద్దే దస్తగిరిరెడ్డి, కొత్తమిద్దె రవీంద్రారెడ్డి మాట్లాడుతూ తమ గురువు కొవ్వూరు సుబ్బారెడ్డి వర్ధంతి సందర్భంగా ఈ చలివెంద్రం ఏర్పాటు చేయడం తమ అదృష్టమన్నారు. నాగేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు యాదవ్, బడిగించల శ్రీనివాసులు, చౌడం సుబ్రమణ్యం, ప్రజలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌కు ఎమ్మెల్సీ ఏసురత్నం నివాళి

వేంపల్లె : మండలంలోని ఇడుపులపాయి వ్యవసాయ క్షేత్రంలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి సమాధి వద్ద మంగళవారం ఎమ్మెల్సీ ఏసురత్నం నివాళులర్పించారు. ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఆయన వైఎస్ఆర్ ఘాట్‌ను సందర్శించారు. అనంతరం ఏసురత్నం మాట్లాడుతూ వైఎస్ఆర్ అడుగుజాడల్లో నడిచేందుకు కృషి చేస్తానని తెలిపారు. వైఎస్ఆర్ ఆశయాలను నేరవేర్చేందుకు సిఎం జగన్ పాలుపడుతున్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు వైసిపిలో సముచిత న్యాయం జరుగుతుందనే దానికి తనకు ఎమ్మెల్సీ ఇవ్వడమే నిదర్శనమన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

వేంపల్లె : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగించాలని అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు రామాంజనేయులు కోరారు. బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక క్రిష్టియన్ కాలనీలో అంబేద్కర్ చిత్రపటాన్ని ట్రాక్టర్‌లో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు సందర్భంగా మన ఊరు-మన పండుగ కార్యక్రమంలో భాగంగా ప్రతి దళితవాడలో మూడు రోజులపాటు అంబేద్కర్ గ్రామోత్సవం ఉంటుందన్నారు. నేటి యువతకు అంబేద్కర్ సేవలు తెలియజేయడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో ఎస్సి, ఎస్టి మానిటరింగ్ సభ్యులు వి.నాగన్న, అంబేద్కర్ సేవా సమితి సభ్యులు జి.శేఖర్, టీచర్ ఓబులేసు, మాణిక్యరావు, నర్సయ్య, కరుణాకర్, కుమార్, మైఖేల్, డేవిడ్, సత్యమయ్య, ఆథోని, కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు : ఎంపీ

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రతి గడపకు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వాన్నికే దక్కుతుందని కడప ఎంపీ వైఎస్‌అవినాష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఇడుపులపాయి గ్రామంలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జగనన్నే మా భవిష్యత్తు అంటూ ఇడుపులపాయి ప్రజలు ఎంపీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ ప్రతి ఇల్లు తిరుగుతూ ప్రభుత్వం అందించే పథకాలను వివరించారు. నవరత్నాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పులివెందుల ఒఎస్‌డి అనిల్‌కుమార్ రెడ్డి, ఇడుపులపాయి సర్పంచు చలపతి, జడ్‌పిటిసి రవికుమార్ రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రి, వైసిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, వేంపల్లె సర్పంచు రాచినేని, మానవతా సేవా సంస్థ మండల కన్వీనర్ కావలి కృష్ణతేజా, శంకరయ్య, పుల్లయ్య, నిషార్ బాషా, శ్రవణ్‌కుమార్, చాను, దర్బార్, పద్మా రాజ్‌కుమార్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు

ప్రజా సంక్షేమమే జగనన్న ఆశయం

ప్రజా సంక్షేమమే జగనన్న ఆశయమని ఎంపిటిసి పద్మా రాజ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక 3వ సచివాలయ పరిధిలోని గరుగువీధిలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప వద్దకు వెళ్లి ప్రజలు, లబ్ధిదారులతో వైసిపి ప్రభుత్వ పాలనపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ మటన్ బాబా, గృహ సారధులు బాబి, సుబ్బలక్షుమ్మ, వేణు, వాలంటీర్లు రామకృష్ణ, రవికుమార్ పాల్గొన్నారు.

సమస్యలు వింటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

అందరికీ ఆదర్శం జ్యోతిబా పూలే : జెసి

కడపలో జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

మహాత్మా జ్యోతిబా పూలే అందరికీ ఆదర్శ ప్రాయుడనిఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని జెసి సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో మహాత్మ జ్యోతిబా పూలే 197వ జయంతి ఉత్సవాలు జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముందుగా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సాయికాంత్ వర్మ మాట్లాడుతూ సామాన్య జీవితంతో అసాధారణంగా కృషి చేసిన మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. "సత్య షోడచ సమాజం" అనే సంస్థను నెలకొల్పిన ఆయన అన్ని వర్గాల వారి మధ్య అసమానతలు తొలగించేందుకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ గంగాధర్‌గౌడ్ , పూసర్ల, కృష్ణబలిజ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ విజయ కుమారి, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ వెంకట సుబ్బమ్మ, దేవంగ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మి నరసింహ, బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నారాయణ స్వామి, తొగత వీర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చౌడం రవిచంద్ర, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **నివాళులు అర్పించిన ఎస్‌పి..** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్.ఇ అన్బురాజన్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) తుషార్ డూడి, ఎఆర్ అదనపు ఎస్‌పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఎఆర్ డిఎస్‌పి బి.రమణయ్య, డిపిఒ ఎఒ జ్యోతి , ఆర్‌ఐలు వీరేష్, సోమశేఖర్ నాయక్, డిపిఒ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. **సిపిఎం ఆధ్వర్యంలో..** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పాత బస్టాండ్‌లోని పూలే విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, నగర కార్యదర్శి రామమోహన్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు సుబ్బమ్మ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి, అన్వేష్, పాపిరెడ్డి, లక్ష్మీదేవి, నగర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రారెడ్డి, పారుక్ హుస్సేన్ పూలమాల వేసి నివాళులర్పించారు. **డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో..** డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు ఆధ్వర్యంలో జ్యోతిబాపూలేకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ శివ పవన్ నాయకులు యూసఫ్ పాల్గొన్నారు. **బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..** జిల్లా బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి. రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్, మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో, గౌరవ అధ్యక్షులు గురుస్వామి, ప్రధాన కార్యదర్శి కొప్పుల శివ యాదవ్. నాయకులు సుంకేసుల ఖాదర్బాషా, మధుసూదన రావు, సిఆర్‌ఐ సునీల్ జయంత్, త్రివిక్రమ్ రావు, నారాయణమ్మ, కళ్యా సుధాకర్, పస్తం అంజి, శ్రీనివాసులు, ఆర్ల గంగయ్య, మనుబోలు శ్రీనివాసులు పాల్గొన్నారు. **టిడిపి ఆధ్వర్యంలో..** మహిళలకు విద్యాబుద్ధులు నేర్పిన గొప్ప వ్యక్తి జ్యోతిబా పూలే అని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ కొనియాడారు. పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వికాస్ హరికృష్ణ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కడప బిసి సెల్ అధ్యక్షుడు పివి రమణ, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి నవ్వి కోట శ్రీనివాసులు, 22, 46వ డివిజన్ల ఇన్చార్జిలు శ్రీనివాసులు, భరత్ కుమార్, అనిల్ పాల్గొన్నారు. **బద్వేలు :** డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, ఐద్వా మహిళ సంఘం జిల్లా కమిటి సభ్యురాలు యం.గౌతమి ఆధ్వర్యంలో స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో పూలే 196వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు పి.చాంద్ బాషా, సిఐటియు జిల్లా కార్యదర్శి కె. నాగేంద్రబాబు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ కార్యదర్శి పి సి కొండయ్య, సిఐటియు, కెవిపిఎస్, ఐద్వా నాయకులు పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** అసమానతలు లేని సమాజం కోసం కృషి చేసిన వ్యక్తి జ్యోతిబా పూలే అని సిఐటియు ఏరియా కార్యదర్శి గఫూర్ అన్నారు. మంగళవారం జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా గఫూర్ డ్రైవింగ్ స్కూల్‌లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిన్న నరసింహులు, వీరారెడ్డి, షాబాజ్ పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** జ్యోతిబా పూలే జయంతిని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుండి నడుచుకుంటూ ఆర్‌డిఒ కార్యాలయం వద్దనున్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, ఐఎల్ చిన్నా, నవీన్ రాయల్, మద్దిలేటి, బిర్రు నెల్సన్, కొండయ్య, నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు. **ముద్దనూరు :** స్థానిక వైసిపి కార్యాలయంలో జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా మంగళవారం మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచు రమేష్, నాయకులు తిరుమలరెడ్డి, రాజారెడ్డి, శివరామిరెడ్డి, వాసు, గంగయ్య, రామాంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే వైసిపి ధ్యేయం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పేదల అభ్యున్నతే వైసిపి ధ్యేయమని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెదనపాడు గ్రామంలో మంగళవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి తమ్మిశెట్టి బాలయ్య, సర్పంచు మార్తల ధనలక్ష్మి సాంబ శివారెడ్డి, ఎల్‌జిఆర్ బాబు, ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి, విఆర్‌ఒ నరసింహులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఆదమరిస్తే అంతే..!

ప్రజాశక్తి - కొండాపురం

మండలంలో జాతీయ రహదారి వెడల్పు చేసే పనుల వద్ద హెచ్చరిక బోర్డుల్లేకపోవడం వల్ల ప్రమాదకరంగా మారింది. ఆ పనులు చేసే ప్రదేశంలో ప్రీ కాషన్స్ సూచిస్తూ బోర్డులు ఏర్పాటు చేస్తే వాహన దారులకు రక్షణగా ఉంటుందని పలువురు సూచిస్తున్నారు. ఇటీవల రాత్రి వేళ అటు వెళుతున్న ఓ ఇంజినీరు రోడ్డు ప్రమాదానికి గురై గాయపడ్డారు. కారు నుజ్జునుజ్జయింది. ఆ సమయంలో ఇంజినీరు 100కు ఫోన్ చేసి బయట పడ్డారు. పని చేసే ప్రదేశం బారికేడ్లు ఏర్పాటు చేయకపోవడమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. ఇలాంటి ప్రమాదాల నివారణకు పనులు చేపట్టిన సంస్థ పలు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

హెచ్చరిక బోర్డుల్లేని పని ప్రదేశం

యువగళం పాదయాత్రలో భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు రూరల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రలో మంగళవారం సాయంత్రం జమ్మలమడుగు ఆ పార్టీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. తాడిపత్రి నియోజకవర్గంలో పెద్దపప్పూరు మండలం చిన్న పప్పూరు గ్రామంలో లోకేష్‌ను గజమాలతో భూపేష్‌రెడ్డి సత్కరించారు. ఆయనతో కలిసి పాదయాత్రలో కొంత దూరం అడుగులు వేస్తూ జమ్మలమడుగు నియోజకవర్గం పరిస్థితులు వివరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం

ఖాజీపేట : రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టిడిపికే పట్టం కట్టాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు టి.లక్ష్మిరెడ్డి అన్నారు. మండలంలోని పత్తూరు, కూనవారిపల్లె, బి కొత్తపల్లి గ్రామాల్లో మంగళవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పిచ్చినాయుడు, కృష్ణ యాదవ్, సరిటాల పెద్ద వీరయ్య పాల్గొన్నారు.

మహారాజశ్రీ కడప ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జీ కోర్టులో

S.O.P. No. 3/2023

జెట్టి లక్ష్మీదేవి
...పిటిషనర్

Vs

ది రీజనల్ ఫియఫ్ కమీషనర్, ప్రావిడెంట్ ఫండ్ ఆఫీస్, రైల్వేస్టేషన్ రోడ్, కడప నగరం.
...రెస్పాండెంట్

నోటీసు

పై నెంబరు కేసులో పిటీషనర్ సక్సెషన్ సర్టిఫికేట్ కొరకు పై కోర్టు నందు సక్సెషన్ సర్టిఫికేట్ గ్రాంట్ కొరకు యస్‌ఓపి వేసియున్నది. మీకేమైనా ఆక్షేపణలున్న యెడల 20.4.2023వ తేదీన ఉదయము 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెల్పుకోవలెయును. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
ఊటుకూరు శేషయ్య
అడ్వకేట్,
కడప.

IN THE COURT OF HONBLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA.

I.P.No. 45 / 2021

Madhu sudhan reddy S/o. M. Gurvi reddy, Occ; business, Residing at D.NO. 4/8/206, SV sudhakar reddy colony, Pulivendula, Ysr Kadapa district.
...Petitioner/Creditor

And

1. K. Naga kumari S/O K. Vengal reddy, Age about 50 years, Hindu, Occ: business Residing at. Backside of Sarswathi mandir; Rajeev Gandhi colony, Nagarigutta, Pulivendula town & mandal, Ysr Kadapa district.
2. Attla Aruna W/O Attla Surya Narayana Reddy, aged about 58 years, Hindu, residing at. D.NO. 3/1551, Near Raja Reddy street, Police Line, Kapa city & District.
...Respondent No 1and 3

NOTICE

Where as the petitioner filed the above petition before the Hon'ble Principal Senior Civil Judge, Kadapa to seeking to declare the first respondent as insolvent and subsequently to declare the documents as null and void and the same is posted for your appears on 18-04-2023 your hereby directed to appear before the Hon'ble Principal senior civil judge, Kadapa on 18-04-2023 at 10:30 A.M in person or through your counsel, otherwise the petition may be decided in your absence.

//By Order of the Court//
R.C.OBUL REDDY
Advocate for the petitioner

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, PRODDATUR

OS NO. 516/2020

కందుకూరు శ్రీనివాసులు, S/o కే. వెంకట రమణ, AGE : 36, D.NO. 9/3055 సైదగారి వీధి, ఆంధ్రకేసరి రోడ్ ప్రొద్దుటూరు. కడప జిల్లా.
...వాది

VS

జింక జై రమేష్, S/O లేట్ : జింక వెంకట రమణయ్య AGE :41, హిందూ వ్యాపారము, D .NO.26/168-2-3, మిట్టమది వీధి, ప్రొద్దుటూరు, కడప జిల్లా.
...2వ ప్రతివాది

ఈ నెంబర్ లోని వాది పేర లేట్ : జింక వెంకట రమణయ్య బ్రతికుండు కాలంలో వాది వద్ద 3,00,000 /- 21-08-2019వ తేదీన తీసుకోని ప్రామిసరి నోటు వ్రాయించి గతించియున్నారు. అయితే లేట్ జింక వెంకట రమణయ్య వారసులపై, అయన ఎస్టేట్ పై దావా బాకి రాబట్టు నిమిత్తము వాది దాఖలు చేసి ఉన్నాడు. లేట్ జింక వెంకట రమణయ్య కుమారుడైన పై కనిన నీవు సమన్లు తీసుకొనకుండా రాజశ్రీ కోర్టుకు రాకుండా తప్పించుకొని తిరుగుతున్నావు. కావున నీవు 01-05-2023వ తేదీ పగలు 10:30 గంటలకు పైకోర్టు ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలయును లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

A.SUDHARSHAN
Advocate,
Proddatur.

రాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి: కడప వారి కోర్టులో

O.S.No. 260/2014

1. ఎపి పంచాయతీరాజ్, మినిస్ట్రీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్, డిస్ట్రిక్ట్ యూనిట్, కడప జిల్లా, Rep by Its President R.Nagi Reddy.
2. బి.నాగభూషణం, జనరల్ సెక్రటరి.
...వాదులు

Vs

1. శ్రీ స్వామివివేకానంద E.M.స్కూల్, నాగరాజుపేట, కడప, Repby Its Correspondent Smt.B.N. విజయ నిర్మల & 2 Others.
...ప్రతివాదులు

పై దావాలో 2 & 3 ప్రతివాదులకు పత్రికా ముఖముగా సమనులు

To,
D2. నెల్లూరు రెడ్డెయ్య, S/o సుబ్బయ్య, 2/661, నాగరాజు పేట, కడప సిటీ.
D3. జి.భరత్‌కుమార్, S/o జి.వి.చలమయ్య, C/o స్వామి వివేకానంద E.M స్కూల్, డోర్‌నెం.1/526, నాగరాజుపేట, కడప నగరం.

అను మీ మీద మరియు శ్రీ స్వామి వివేకానంద E.M స్కూల్ కరస్పాండెంట్ గారి పైన, వాదులు, మిమ్ములను దావాదాఖలా ఆస్థిని యథాతథముగా తమకు స్వాధీన పరచుకుని పై దావాను సలిపియున్నారు. సదరు దావా మీ యొక్క హాజరుకు గాను 12.5.2023వతేదీకి వాయిదా వున్నది. కావున సదరు 12.5.2023వతేదీ ఉ॥10.30ని॥లకు మీరు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీకు ఆక్షేపణలు/అభ్యంతరాలు వున్నయెడల కోర్టు వారికి తెలుపుకోనంతట, పై దావాను మీ పరోక్షముగా తీరార్మనించెదరు.

ది: 10/4/2023

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
ఎమ్.సుధాకర్ బాబ్జీ,
వకీలు, కడప.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA

O.S.No. 61/2022

BETWEEN:-
Boreddy Venkateswarlu, S/o. B.Narayana, D.No. 37/614-4-7, Nehru Nagar, Chinna Chowk, Kadapa City & District.
...Plaintiff

And

Abid Ali Muthukuri, S/o. Late M.Moulali, Muslim, D.No.37/1033-8, Nehru Nagar, Kadapa City & District.
...Defendant

నోటీసు

పైన దావాలో వాది, ప్రతివాది అయిన మీ పై ప్రామిసరీ నోట్ అమౌంట్ రాబట్టుకొనుటకు గాను పైన కనపరిచిన కోర్టులో దావా దాఖలు చేసి ఉన్నాడు. మీకు ఏమైన ఆక్షేపనలు ఉన్న ఎడల ప్రతివాదులు అయిన మీరు 26-04-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొనవలెను. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించబడును.

//కోర్టు వారి ఉత్తర్వులు మేరకు//
జి.జ్ఞానప్రసాద్,
అడ్వకేట్ & నోటరీ, కడప.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA

I.A.No. 307/2022 In

O.S.No. 61/2022

BETWEEN:-
Boreddy Venkateswarlu, S/o. B.Narayana, D.No. 37/614-4-7, Nehru Nagar, Chinna Chowk, Kadapa City & District.
...Petitioner/Plaintiff

And

Abid Ali Muthukuri, S/o. Late M.Moulali, Muslim, D.No.37/1033-8, Nehru Nagar, Kadapa City & District.
...Respondent/Defendant

నోటీసు

పైన దావాలో పిటిషనర్, రెస్పాండెంట్ అయిన మీపై ప్రామిసరీ నోట్ అమౌంట్ రాబట్టుకొనుటకు గాను పిటిషనర్, పిటీషన్ షెడ్యూల్ ఆస్థిని తీర్పుకు ముందు జప్తుకు కాను పిటీషన్ దాఖలు చేసియున్నాడు పైన కనపరచిన కోర్టులో దావా మరియు పిటీషన్ దాఖలు చేసి ఉన్నాడు. మీకు ఏమైన ఆక్షేపనలు ఉన్న ఎడల ప్రతివాదులు అయిన మీరు 26.04.2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొనవలెను. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించబడును.

SCHEDULE

Kadapa District, Kadapa Urban Sub-District, Kadapa Municipal Corporation area, Chinna Chowk, 2nd Ward, Corporation Ward No.37, Chalamareddypalli area of Chinna Chowk Village fields of site in
Sarkar Punji D.No.133 an extent of Ac.0.65 cents.
Sarkar Punji D.No.134 an extent of Ac.1.03 cents.
The above two numbers, total extent of Ac.1.68 cents, pyki Road No.1 an extent of Ac. 0.06 cents, pyki on western side an extent of Ac. 0.03 cents or 0.012 hectors of site,
Bounded by:- East: Site of M. Bavali. West : Site of Shaik Nasim Sulthana . North : 30 links width of road. South : Site of Pabbathi Narasimha.

//కోర్టు వారి ఉత్తర్వులు మేరకు//
జి.జ్ఞానప్రసాద్,
అడ్వకేట్ & నోటరీ, కడప.

మహారాజశ్రీ జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.No. 26/2022

O.S.No. 174/2020

నీలి క్రిష్ణమూర్తి రావు, S/o లేట్ ఎన్.చిన్నశివయ్య, వయసు 66 సంవత్సరాలు, హిందూ, రిటైర్డ్ జూనియర్ అసిస్టెంట్, డోర్‌నెం.20-155, సంజామలమోటు, జమ్మలమడుగు టౌన్, కడప జిల్లా.
...పిటిషనర్

Vs

R1). బి.చక్రపాణి, S/o బి.వీరయ్య, వయసు 62 సంవత్సరాలు, హిందూ, రిటైర్డ్ ఆర్‌ఐఒ, R/o డోర్‌నెం.39/601-3, అరవింద నగర్, పటేల్ రోడ్, కడప సిటి.
...రెస్పాండెంట్ నెం.1

R2) The Regional Joint Director of Intermediate Education, Yerramukkapalle, Kadapa.

1వ రెస్పాండెంట్‌కు నోటీసు

పిటిషనరు 2వ రెస్పాండెంట్ కస్టడి లో వున్న నీ తాలుకు జప్తు అయిన మొత్తం రూ.1,98,451/-లను కోర్టుకు పంపమని కోరుచూ పై నెంబర్ ఇ.పి.ని మీ పైన పై కోర్టు నందు దాఖలు చేసివున్నారు. పై నెంబర్ ఇ.పిలో 1వ రెస్పాండెంట్ అయిన నీవు 26.04.2023వ తేదీన హాజరు అగుటకు గాను వాయిదా వున్నది. కనుక 26.04.2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట నీ ఖుద్దన గాని వకీలు ద్వారా గాని ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట నీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

//By Order of the Court//
T.PEERAIAH, B.A., L.L.B.,
Advocate,
Proddatur.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, PRODDATUR

IA NO. 754/ 2020

OS NO. 516/2020

కందుకూరు శ్రీనివాసులు, S/o కే. వెంకట రమణ, AGE : 36, D.NO. 9/3055 సైదగారి వీధి, ఆంధ్రకేసరి రోడ్ ప్రొద్దుటూరు. కడప జిల్లా.
...పిటిషనర్/వాది

VS

జింక జై రమేష్, S/O లేట్ : జింక వెంకట రమణయ్య AGE :41, హిందూ వ్యాపారము, D .NO.26/168-2-3, మిట్టమది వీధి, ప్రొద్దుటూరు, కడప జిల్లా.
...2వ రెస్పాండెంట్లు/2వ ప్రతివాది

ఈ నెంబర్ లోని పిటిషనర్ / వాది పేర లేట్: జింక వెంకట రమణయ్య బ్రతికుండు కాలంలో పిటిసినర్/ వాది వద్ద 300000/- 21-08-2019 వ తేదీన తీసుకోని ప్రామిసరినోటు వ్రాయించి గతించియున్నారు. అయితే లేట్ జింక వెంకట రమణయ్య వారసులపై దావా దాఖలు చేస్తూ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని జప్తు కోరుతూ పై I.A. దాఖలు చేసి ఉన్నాడు. 2వ రెస్పాండెంటు ఐన నీయు నోటీసులు తీసుకొనకుండా తిరుగుతున్నావు. అయితే పై I.A. నెంబర్ లో 2వ రెస్పాండెంట్/ 2వ ప్రతివాది ఐన నీవు 01-05-2023 వ తేదీ పగలు 10: 30 గంటలకు పై కోర్టు ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలయును లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

SCHEDULE

కడప జిల్లా ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్, ప్రొద్దుటూరు సబ్ డిస్ట్రిక్ట్, ప్రొద్దుటూరు టౌన్, మున్సిపాలిటీ వార్డ్ నెంబర్ 26 సర్వే నెంబర్ 416 పైకి AC 0.30 సెంట్స్ అండ్ పైకి AC 0.05 సెంట్స్ అండ్ 280 SQUARE లింక్స్ OR 0.022 హెక్టార్ల స్థలం అందులో కట్టబడిన D.NO. 26 /168-2-3 గల ఇండ్లు అందుకు దిశలు.
తూర్పు : రాశి రస్తా,
పడమర : ఇతర ఇండ్లు, ఉత్తరం:D. NO.26 /168-2-1 కృష్ణ మూర్తి ఇండ్లు, దక్షిణం : రాశి రస్తా.
ఈ హద్దులు లోగ
తూర్పు పడమర : 57 .5 అడుగు OR 17 .526 మీటర్లు ఇంక్లూడింగ్ రస్తా AT ఈస్ట్
ఉత్తరం-దక్షిణం: 40FEET OR192 మీటర్లు ఇంక్లూడింగ్ ది హాఫ్ రోడ్ AT సౌత్.
MARKET VALUE : 4,35,000 /-

A.SUDHARSHAN
Advocate,
Proddatur.

IN THE COURT OF THE HONOURABLE ADDL., SENIOR CIVIL JUDGE, KADAPA.

I.P. No. 12/2023

Vallepu Sunitha, W/o. V. Kishore, Hindu, aged 40 years, residing at D.No. 21/1234, Chalama-reddypalli, Chinna Chowk, Kadapa city, Y.Š.R.District.
...Petitioner

Vs

1) Bathala Varalakshmi, W/o. B. Venkata Subbaiah, Hindu, aged about 40years, House wife, residing at Chalamareddypalli, Chinna Chowk, Kadapa city & District.
2) Rayachoty Venkata Subbamma, W/o. R. Venkata Subbaiah, Hindu, aged about 45 years, Housewife, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city & District.
3) Savithramma, W/o. Ramana (police), Hindu, aged about 45 years, Housewife residing at Chalamaredypalli Village, Chinna Chowk, Kadapa city & District.
4) V. Jayamma, W/o. Late V. Subbarama Naidu, Hindu, aged about 70years, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city& District.
5) M. Anjanamma, W/o. Venkata Subbaiah, Hindu, aged about 40 years, Housewife. residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapacity & District.
6) Meda Venkatamma, W/o. V. Siddaiah, Hindu, aged about 55 years,Housewife, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapacity & District.
7) Bhala Radha, W/o. B. Kalyan, Hindu, aged about 30 years, Housewife,residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city &District.
8) Bathala Sridevi, W/o. B. Venkata Ramana, Hindu, aged about 35 years, Housewife, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapacity & District.
9) Bathala Venkata Subbamma, W/o. B. Venkata Subbaiah, Hindu, agedabout 35 years, Housewife, residing at Chalamareddypalli Village, ChinnaChowk, Kadapa city & District.
10) Bathala Venkata Krishna, S/o. B. Seenappa, Hindu, aged about 30years, Business, residing at Chalamareddypali Village, Chinna Chowk,Kadapa city & District.
11) B. Venkata Ramana, S/o. B. Krishnaiah, Hindu, aged about 50 years,Business, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapacity & District.
12) Bathala Kondamma, W/o. B. Ramaiah, Hindu, aged about 55 years,Housewife, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapacity & District.
13) K. Niraja, W/o. K. Saradhi, Hindu, aged about 38 years, Housewife, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city &District.
14) T. Chamundi, D/o. T. Chengaiah, Hindu, aged about 40 years,Housewife, residing at Chalamaredypalli Village, Chinna Chowk, Kadapacity & District.
15) Vallepu Nagamuni, S/o. V. Gangaiah, Hindu, aged about 60 years, Business, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapacity & District.
16) Saroja, W/o. Nagaiah, Hindu, aged about 50 years, Housewife,residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city & District.
17) D. Govindamma, W/o. D. Venkata Subbaiah, Hindu, aged abour 55 years, Housewife, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city & District.
18) Sudha (Transgender), Hindu, aged about 32 years, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city & District.
19) Krishna Veni (Transgender), Hindu, aged about 33 years, Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city & District.
20) Manisha (Transgender), Hindu, aged about 32 years, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city & District.
21) Kondamma (Transgender), Hindu, aged about 34 years, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city & District.
22) Tirupathi Padma, C/o. Nanda Kumar (Son), Hindu, aged about 45years, Housewife, residing at Chalamareddypalli Village, Chinna Chowk,Kadapa city & District.
23) Tirupathi Bujji, W/o. T. Surendra, Hindu, aged about 30 years, residingat Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city & District.
24) C. Chinnakka, W/o. Suri, Hindu, aged about 40 years, Housewife,residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city &District.
25) T. Sivamma, W/o. T. Suresh, Hindu, aged about 50 years, Housewife,residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa cityDistrict.
26) Radha (Transgender) Hindu, aged about 30 years, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city & District.
27) Dornala Bhavani, W/o. D. Malikarjuna Reddy, Hindu, aged about 50years, Housewife, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city & District.
28) Banka Chandra Sekhar Reddy, S/o. Rami Reddy, Hindu, aged about55 years, Business, residing at Chalamareddypalli Village, Chinna Chowk,Kadapa city & District.
29) Meda Lakshmi, W/o. M. Venkata Krishna, Hindu, aged about 35 years,Housewife, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapacity & District.
30) Gampa Venkata Ramana, S/o. G. Muniswamy, Hindu, aged about 45years, Business, residing at Chalamareddypalli Village, Chinna Chowk,Kadapa city & District.
31) Rajeswari, W/o. Chinnodu, Hindu, aged about 55 years, Housewife,residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city &District.
32) Noorjahan, W/o. Late Masthan, Muslim, aged about 50 years,Housewife, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapacity & District.
33) Rathnapal, S/o. Rathnapal, Hindu, aged about 35 years, Business, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city &District.
34) Gandi, S/o. Anjaneyulu, Hindu, aged about 35 years, Business,residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city &District.
35) Bathala Dabbala Siva, S/o. B. Venkata Subbaiah, Hindu, aged about28 years, Business, residing at Chalamareddypalli Village, Chinna Chowk,Kadapa city & District.
36) Gowri, C/o. Krishna (Son), Hindu, aged about 40 years, Housewifereresiding at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city &District.
37) Gampa Bujji, W/o. Siva Prasad, Hindu, aged about 35 years,Housewife, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapacity & District.
38) Kalpana, W/o. Uday Kumar Reddy, Hindu, aged about 20 years,Housewife, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapacity & District.
39) Gampa Kavitha, W/o. Venkata Ramana, Hindu, aged bout 30 years,Housewife, residing at Chalamareddypalli Village, Chinna Chowk, Kadapacity & District.
40) Veera Lakshumma, W/o. Alaiah Ramana, Hindu, aged about 32years, Housewife, residing at Chalamareddypalli Village, Chinna Chowk,Kadapa city & District.
41) Dornala Anjanamma, W/o. D. Shekar Reddy, Hindu, aged about 35years, Housewife, residing at Chalamareddypalli Village, Chinna Chowk,Kadapa city & District.
42) Kukalola Varalakshmi, W/o. K. Subba Reddy, Hindu, aged about 35years, Housewife, residing at Chalamareddypalli Village, Chinna Chowk,Kadapa city & District.
43) Mani, S/o. Eswaraiah, Hindu, aged about 40 years, Business, residingat Chalamareddypalli Village, Chinna Chowk, Kadapa city & District.
44) Lavanya, W/o. Ramanjaneya Naidu, Hindu, aged about 30 years,Housewife, residing at Chalamaredypalli Village, Chinna Chowk, Kadapacity & District.
...Respondents

GENERAL PUBLIC NOTICE & RESPONDENTS

The above named petitioner filed the above I.P., praying theHon'ble Court to declare her as an indigent person and also for otherreliefs. If either respondents or any persons are having objections toappear before the above named Court on 20-04-2023 either inperson or through your authorized counsel. Failing which the matterwill be decided as exparte.

//By Order Of the Court//
V. HARINADHA REDDY
Advocate for petitioner, KADAPA. Cell: 9959761065.